# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- బొమ్మలరామారం మండలంలో ఇంటింటి ప్రచారం
- నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



బొమ్మలరామారం : చౌదర్‌పల్లిలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రసంగాన్ని శ్రద్ధగా వింటున్న ప్రజలు

బొమ్మలరామారం, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పీజీతండా, చౌదర్‌పల్లి, మాచన్‌పల్లి, నాయకునితండా, లక్ష్మితండా, తిమ్మాపురం, బోయిన్‌పల్లి, మునీరాబాద్, గద్దరాళ్లతండా, ప్యారారం, సోలీపేట, చీకటిమామిడి, మర్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ అందుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. వరి ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఆలేరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ నాయకుల అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే చీకటిమామిడి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో గెలువలేమని భావించి కాంగ్రెస్ దాడులకు ప్రేరేపిస్తుందని, నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే హింసాయుత సంఘటనలు మరిన్ని పెరిగే అవకాశం ఉంటుందని చెప్పడానికి ఈ దాడి నిదర్శనమన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కుషంగల సత్యానారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సింహ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, నాయకులు ఈశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దామోదర్‌గౌడ్, చంద్రమౌళి, రాజన్‌నాయక్, కృష్ణ, బలరాం, గణేశ్, రమేశ్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్, ఈశ్వర్, రామకృష్ణ, సుదర్శన్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : సర్వేపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**మాదాపురంలో..**

తుర్కపల్లి : మండలంలోని మాదాపురంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూసాని వెంకటేశ్, మాజీ సర్పంచ్‌లు హరినాయక్, సీస నారాయణ, ఉప సర్పంచ్ సీసరాజు, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షులు జాలిగాం కృష్ణ, లక్ష్మణ్, చంద్రమౌళి పాల్గొన్నారు.

**ఆలేరు మండలంలో..**

ఆలేరు రూరల్ : బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ... మంగళవారం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**సర్వేపల్లిలో...**

ఆత్మకూరు(ఎం) : మండలంలోని సర్వేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ దంతూరి వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి వెంకటేశ్, రవీందర్, సిద్ధులు, సుదర్శన్‌రెడ్డి, నర్సింహ, అంజయ్య, నరేశ్, యాదయ్య పాల్గొన్నారు. మండలంలోని పుల్లాయిగూడెంలో బుధవారం ప్రచారం ప్రారంభించి కూరెళ్ల, రాఘవాపురం, దుప్పల్లి, నర్సాపురం, లింగరాజుపల్లి, సిద్ధాపురం, తుక్కాపురంలో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ తెలిపారు.

**బాహుపేటలో..**

యాదగిరిగుట్ట : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారం జోరందుకున్నది. మంగళవారం యాదగిరిగుట్ట మండలం బాహుపేటలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఆరె ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, కుండె శ్రీకాంత్, శశిధర్‌గౌడ్ పాల్గొన్నారు. మల్లాపురంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఒగ్గు మల్లేశ్ మాట్లాడుతూ.. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. వార్డు సభ్యులు బాలరాజు, కృష్ణస్వామి, నాయకులు శ్రీహరి, శ్రీశైలం, కృష్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.



తుర్కపల్లి : మాదాపురంలో వృద్ధులను ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి : డీఏఓ

యాదగిరిగుట్ట, అక్టోబర్ 31 : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి అనూరాధ సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని సాధువెల్లి గ్రామంలో అజీవా మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలుగకుండా వసతులు కల్పించాలని సంస్థ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్, ఏఈఓ ప్రణయ్‌రెడ్డి, ఎఫ్‌పీఓ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి చెందిన కడకంచి భిక్షపతి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అందజేసిన రూ.5 వేలను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి చెందిన ఉగ్గె భిక్షపతి ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. సంవత్సరం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ.. దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. భిక్షపతి చికిత్స కోసం ఆయన స్నేహితుడు మంగళవారం రూ.9 వేల ఆర్థిక సాయం అందజేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాన్ని అమ్ముతారు

- మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

ఆలేరు, అక్టోబర్ 31 : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం దురదృష్టకరమని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. మంగళవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ దూషించుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు తలుచుకుంటే దుమ్ము లేచిపోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రాన్ని అమ్ముతారని, బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలేరులో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసినందుకు బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలతో ఓటర్లను మభ్యపెడుతున్నారని, ప్రజలు మోసపోవద్దని సూచించారు. కర్ణాటకలో రైతులకు రోజుకు 5 గంటల విద్యుత్ మాత్రమే ఇస్తున్నామని స్వయంగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చెప్పడంతో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ బ్రోకర్లుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టర్ల కోసం బీజేపీకి అమ్ముడుపోయాడని దుమ్మెత్తిపోసిన రేవంత్‌రెడ్డి, తిరిగి మునుగోడు కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాదు.. కోవర్టు బ్రదర్స్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఆలేరు నియోజకవర్గం ఎలా ఉన్నదో, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలా ఉన్నదో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకొని ఆలేరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కౌన్సిలర్లు శ్రీకాంత్, రాములు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య

## ఓటమి భయంతోనే దాడులు

- ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడికి బీఆర్ఎస్ ఖండన

యాదగిరిగుట్ట, అక్టోబర్ 31 : ఓటమి భయంతోనే మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడులకు పాల్పడ్డారని, ఈ దాడి అత్యంత హేయమైన చర్య అని ఆయా మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు ఖండించారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడులు, హత్యాయత్నాలు సరి కాదన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాకలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించారు.

తుర్కపల్లి : కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్యగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వినిఖిల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

మోటకొండూర్ : ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం సరికాదని మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, కో ఆప్షన్ సభ్యుడు బురాన్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భూమండ్ల సుధీర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

గుండాల : బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతును చూసి ఓర్వలేక, రాజకీయంగా గెలిచే దమ్ము లేక కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఖలీల్ ఆరోపించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దాడిని తీవ్రంగా ఖండించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |